తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
06 మే 2024
పేజీలు : 08
Follow :



## కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పడం

# ఖాయం..!

### మాజీ ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

హామీలు విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పడం ఖాయం అని నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, కార్యకర్తలు చేరిక ధన్వాడ మండలం మందిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ శాసనసభ్యులు, పార్టీ జిల్లా బిఆర్ఎస్‌లో చేరారు. ఉప సర్పంచ్, 2వ, 4వ, 6వ వార్డు సభ్యులు, 40 మంది నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వారందరికీ గులాబీ కండువాలతో పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. 2లో..

# మహిళలను కోటీశ్వరులను చేస్తాం

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలను కోటీశ్వరులను చేస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం హన్వాడ మండలం కిష్టంపల్లి, గుండ్యాల, లింగనపల్లి గ్రామాలలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్‌ని గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆశీర్వదించి, గొప్ప విజయాన్ని ఇచ్చారని, అలాగే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వంశీచంద్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలలలోపే సుమారు 30 వేల ఉద్యోగాలు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు రేషన్ కార్డులు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. మహబూబ్ నగర్ జిల్లా ప్రజలకు మంచి రోజులు వచ్చాయని, మన జిల్లా బిడ్డ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మన మందరం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రేవంత్ రెడ్డి నా



యకత్వాన్ని బలపరచాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పార్టీ కార్యకర్తలకు తప్ప పేదవారికి ఎవరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వ లేదని, కాంగ్రెస్ పాలనలో అలా ఉండదని, నియోజక వర్గానికి సంవత్సరానికి 4 వేల ఇందిరమ్మ ఇల్లను అర్హులైన వారికి కట్టిస్తామని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగులకు రానున్న రోజుల్లో వేల సంఖ్యలో ఉద్యోగాలు వస్తాయని, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని ప్రభుత్వ ఉద్యోగం పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి సురేందర్ రెడ్డి, టంకర కృష్ణయ్య, మహేందర్, జానకిరాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, చెన్నయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

# జహీరాబాద్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



### మంత్రి దామోదర రాజానర్సింహ

**మునిపల్లి, మే 5(జనం సాక్షి)**

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం అని వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజానర్సింహా అన్నారు. ఆదివారం నాడు మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను, గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. ఆగస్టు 15 లోపు 2 లక్షల రుణ మాఫీ చేసి తీరుతామన్నారు. మే 9లోపు రైతులందరికి రైతు భరోసా అందిస్తామన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శేట్కార్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. బీజేపీ నాయకులు యువతను రెచ్చగొట్టి మత రాజకీయాలను చేస్తున్నారని మంత్రి ఆరోపించారు. బీజేపీని గెలిపిస్తే మత విద్వేషాలు పెరుగుతాయా న్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్, మండల పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్, మాజీ ఎంపిపి రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ హిలాల్ రజియిద్దీన్, పిఏసిఎస్ చైర్మన్ పద్మదుర్గయ్య, సంగమేశ్వర్, సుధాకర్ రెడ్డీ, నరేందర్ గౌడ్ ,ల్యాగల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలే నాకు ఆప్తులు,

# ఆత్మబంధువులు

- **నమ్మినవారు వెళ్ళినా..నన్ను నిలబెడుతుంది మీరే**
- **విద్యావంతుడు,నిజాయితీపరుడు ప్రవీణ్ కుమార్‌ని గెలిపించాలి**
- **మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి బ్యూరో మే 05 (జనంసాక్షి)**

ప్రజలే నాకు ఆప్తులు,ఆత్మబంధువులని, నమ్మినవారు వెళ్ళినా..నన్ను నిలబెడుతుంది మీరేనని, విద్యావంతుడు, నిజాయితీపరుడు ప్రవీణ్ కుమార్ నీ గెలిపించాలని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం పార్లమెంట్ అభ్యర్థి ఆర్. ఎస్ ప్రవీణ్ కుమార్‌కి మద్దతుగా నిరంజన్ రెడ్డి వనపర్తి మండలం సవాయిగూడెం,చందాపూర్ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేసారు. గ్రామాలలో మహిళలు,రైతులు పెద్ద ఎత్తున కదలిరాగా ర్యాలీ నిర్వహించారు.ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. 2లో

# కాంగ్రెస్ ప్రచారంలో ఉమా షెట్కార్



**నాగలిగిద్ద మే 5 (జనం సాక్షి)**

జహీరాబాద్ పట్టణంలో ఆదివారం రోజు నాగుల కట్ట కాలనీ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ సతీమణి ఉమా షెట్కార్, మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ సునీత హనుమంతరావు పటేల్,మరియు ఏఐసీసీ స్పోర్ట్స్ పర్సన్ గిరిజ షెట్కార్, మాజీ జెడ్పిటిసి సంగీత జితేంద్రనాథ్ షెట్కార్‌లు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి ఆరు గ్యారెంటీల పైన ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇవాళ ఉదయం నుండి ప్రచారంలో పాల్గొన్నారు గత ప్రభుత్వంలో ప్రజలకు ఏమీ పథకాలు అందలేదని చెప్పారు. వారి కుటుంబాలకి తప్ప సాధారణ ప్రజలకు మొండి చేయి చూపించిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు కాకపోయినా గ్యారెంటీలు మాత్రం ప్రజల్లోకి వెళ్లిపోయాయి మే 13న జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ పటేల్, మనోహర్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం

**మొదటి పేజీ తరువాయి..**

ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బి ఆర్ యస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం సంక్షేమంలో ముందంజలో ఉందని రాష్ట్రం సాధించిన బిఆర్ఎస్ పార్టీ వైపే ప్రజలు ఉన్నారని ఇతర పార్టీలకు తావులేదని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో 6 గ్యారంటీలను అమలు చేయకుండా సియం రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద ఒట్టు వేసి దొంగ ప్రమాణాలు చేస్తున్నారు కాని రేవంత్ రెడ్డి మాటలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్తితిలో లేరు అని అన్నారు..ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలే నాకు ఆప్తులు,ఆత్మబంధువులు

**మొదటి పేజీ తరువాయి..**

అనంతరం జరిగిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ నేను నమ్మిన వారు పదవులు, ఆస్తులు, అంతస్తులు సంపాదించుకొని అధికారం కోసం పార్టీలు మారారని అటువంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. చంధాపూర్, సవాయిగూడెం గ్రామాలను అభివృధి చేశామని కాని ప్రజలు కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోయి కాంగ్రెస్ పార్టీని గెలిపించి సంక్షేమ పథకాలు అందక అరిగోసా పడుతున్నారని అన్నారు. రైతు భీమా, రైతు బంధు, రైతు ఋణ మాఫీ, కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కొట్టు, ఆసరా పింఛన్లు, ధాన్యం కొనుగోలు వంటివి కాంగ్రెస్ ప్రభుత్వంలో మాయం అయినాయని అన్నారు. మన సమస్యల కోసం పోరాడే నాయకుడు మాజీ పోలీసు అధికారి ప్రవీణ్ కుమార్‌నీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం, మహేశ్వర్ రెడ్డి, చెన్నారెడ్డి, చిట్యాల రాము మండల నాయకులు పాల్గొన్నారు.

## నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించండి

**తూప్రాన్ మే 5(జనం సాక్షి):**



మెదక్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి ముదిరాజ్ బిడ్డ నీలం మధు గెలిపించండి ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తారని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తెలిపారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో కౌన్సిలర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ఆరు పథకాలు మరియు ఇతర పథకాలు అమలు కావాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని దీవించాలని కోరారు. బడుగు బలహీన వర్గాల అభ్యర్థి ముదిరాజ్ బిడ్డను భారీ మెజారిటీతో గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులను తెలంగాణ సమస్యలను ఢిల్లీలో వినిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లు కృష్ణ రవీందర్ గుప్తా, శ్రీశైలం గౌడ్, రఘుపతి సత్యనారాయణ, శుభ అంజయ్య, సుధాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తా

**పుల్కల్ మే 05 (జనం సాక్షి)**

ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని ఆదివారం నాడు ఉమ్మడి పుల్కల్ మండలం బొమ్మిరెడ్డి గూడెం తండ లో గిరిజన మహిళలతో కలసి ప్రచారం నిర్వహించారు. ఎంపీగా ఆశీర్వదించి గెలిపిస్తే సింగూర్ ప్రాజెక్ట్ ను పర్యటక రంగంలో ముందుంచుత జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో లోని నియోజకవర్గలలో ఉపాధికై నిరుద్యోగ యువకుల కోసం పరిశ్రమలు ఏర్పాటు చేస్తానన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తున్న నాకు మీరందరూ అండంగా ఉండాలన్నారు ఇప్పటివరకు సురేష్ సెట్కార్ కు ఒకసారి బీబీ పాటిల్‌కు రెండు సార్లు అవకాశం ఇచ్చారు కానీ వాళ్ళు ఇలాంటి అభివృద్ధి చేయలేదన్నారు ఒకసారి నాకు అవకాశం ఇవ్వాలని ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, శివాజీ, జస్వంత్, కిరణ్, అకేష్, నరేందర్ రవి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ గెలుపు ఖాయం

### కాంగ్రెస్ నాయకుల ముమ్మర ప్రచారం

**రాయికోడు మే 5 (జనం సాక్షి)**



మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాలలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ సెట్కార్ కు మద్దతుగా ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు ఆధ్వర్యంలో సంగపూర్, ఎంకేపల్లి, ఔరంగ నగర్, హస్నాబాద్, కోడూర్, రాయిపల్లి, పల్లి,ఇందూరు తదితర గ్రామాలలో నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నరసింహులు తో పాటు జడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి అంజయ్య, డీసీఎంఎస్ మాజీ అధ్యక్షులు పి సిద్ధన్న పటేల్, లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఈ ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి జరిగిందన్నారు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో రాయికోడ్ మండలంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నా యన్నారు. ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏ ప్రభాకర్,మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బసవరాజ్ పాటిల్, రాయికోడు, కర్చల్ తాజా మాజీ సర్పంచులు కేదార్నాథ్ పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు మహంకాళి, జ్ఞానేశ్వర్, బాబు కుమార్, హనుమాన్ గౌడ్, శాంత కుమార్, సిద్ధన్న, మచ్చేందర్ ,వినయ్, యాదవ్, శేఖర్, రఫిక్, రాజకుమార్ యాదవ రెడ్డి, వీరేందర్ పాటిల్, కపిల్, శ్రీనివాస్, రవిపాటిల్ సంజీవ్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి కాంగ్రెస్

### మాజీ ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి

**కొండపాక/కుకునూరు పల్లి మే 5(జనం సాక్షి):**

పేద బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే జిల్లా డిసిసి అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లకుడారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరుపాక శ్రీనివాస్ రెడ్డి, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు కందూరి ఐలయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఆండలమ్మ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంతకుముందు బిజెపి,బిఆర్ఎస్ పార్టీల నుండి 20 మంది కార్యకర్తలు నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాలలో వెలుగు నింపి ఆర్థికంగా బలోపేతం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని పిలుపునిచ్చారు.ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గృహలక్ష్మి కింద 2500 మహిళలకు



ఉచిత బస్సు సౌకర్యం కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని,నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామని తెలిపారు. గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో చేసిన మోసాలను వివరిస్తూ చేదు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని ఓటర్లను కోరామన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగపురి మురళి, పత్తిరి రాము, పత్తిరి స్వామి, కానుగుల చంద్రం, మేర్గోజి కరుణాకర్, కంకణాల మల్లేశం, లంబ మైసయ్య, కంకణాల కిష్టయ్య, బచ్చలి శివ,ఎల్ల రవి, కందూరి నర్సింలు తదితరులు ఉన్నారు.

# నియంతృత్వ బిజెపి,కాంగ్రెస్ పార్టీలను నిలువరిద్దాం

### నూనె కుమార్ యాదవ్

**కొండపాక, మే 5(జనం సాక్షి):**



నియంత బిజెపి కాంగ్రెస్ పార్టీలను చిత్తుగా ఓడించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రాం రెడ్డికి మద్దతుగా మండలంలోని వెలికట్టే ఆరేపల్లిలో గులాబీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంత పోకడల పోతున్నారని ఆయన విమర్శించారు. గత ఎన్నికలలో మాయమాటలు చెప్పి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు హామీలలో విఫలమైందన్నారు. హామీల అమలు తర్వాతనే ప్రజలను ఓట్లను అడగాలని అన్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి మెదక్ ఎంపీగా గెలిచిన నెల రోజులలో తన సొంతంగా రూ. 100 కోట్ల నిధులతో ట్రస్టు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తారని తెలిపారు. కులాల మతాల పేరుతో రాజకీయాలు చేసే నాయకులను ప్రజలు వచ్చే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు.కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి మెదక్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దోమల ఎల్లం యాదవ్,పెరుగు ఆంజనేయులు,సున్నం భాస్కర్,పల్లె బాబు,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించండి

**కొండాపూర్ మే 5:(జనం సాక్షి)**



మెదక్ పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని శక్తి కేంద్రం ఇంచార్జ్ వెంకటేశంపిలుపునిచ్చారు. మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావును గెలిపించాలని శక్తి కేంద్ర ఇన్చార్జ్ వెంకటేశం ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు బిజెపి పాలనను ప్రజలంతా కోరుకుంటున్నారని మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావును భారి మెజార్టీ తో గెలిపించాలని బిజెపి కొండాపూర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి అన్నారు శక్తి కేంద్ర ఇన్చార్జ్ వెంకటేశ. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రిజర్వేషన్లపై కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలో బిజెపిని వదిలాం చేస్తున్నాయనీ ప్రజలు వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల సాయికుమార్, రాజేందర్ రెడ్డి, గొల్ల సత్యమ్మ, మల్లేశం ప్రవీణ్ గౌడ్, వెంకట్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## వెంకట్రాంరెడ్డికి ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం

### మండలవైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్

**చిన్న శంకరంపేట మే 5 (జనం సాక్షి)**

బిఆర్ఎస్ ఎంపీ మెదక్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి మద్దతుగా చిన్న శంకరంపేట్ మండలం శాలిపేట గ్రామములో ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిని గెలిపించగలరని వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ సాయన్న పోచయ్య, వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు ఇత్రబోయిన రాములు, మాలే రాములు, మల్లక్కొల్లా మల్లయ్య, భూతు స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి మోడీతోనే సాధ్యం

## చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**గండీడ్ మే 5 (జనం సాక్షి)**

ఉమ్మడి గండిడ్ మండల మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ నాయకులు ఆర్ సంజీవరెడ్డి, డబ్బుల ఉమాపతి రెడ్డి, పసుపుల సురేందర్ రెడ్డి లు చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో ఆదివారం నంచర్ల గేట్ లో బిజెపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయడంలో గోరంగా విఫలమైందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బి ఆర్ ఎస్ ప్రభుత్వం



రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయలేదని, దేశం, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి రావాలని ఆ దిశగా ప్రజలు బిజెపికి ఓటు వేసి బీజేపీ ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుండి తమను గెలిపిస్తే కేంద్రం నుండి అధిక నిధులు తెచ్చి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు ఒకటేనని ఆ రెండు పార్టీలకు ఓటు వేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు అంటే దేశానికి సంబంధించిన ఎన్నికలని , కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని మళ్లీ నరేంద్ర మోడీ ప్రధాని అవుతున్నారని అన్నారు. నరేంద్ర మోడీ పాలన నచ్చి బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బిజెపిలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాదరావు, బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు గిరేమోని శ్రీనివాస్, వెన్న ఈశ్వరప్ప, కే ఎస్ ఆర్ ట్రస్టు చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మిరే లక్ష్మయ్య, అసెంబ్లీ కో – కన్వీనర్ శంకర్ నాయక్, అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.



## డిబిఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శికి పరామర్శ

**దౌల్తాబాద్ మే 5(జనం సాక్షి)**

దళిత బహుజన ఫ్రంట్ జాతీయ ప్రధాన కార్యదర్శి పెద్ద లింగన్నగారి శంకర్‌ను దౌల్తాబాద్ మండల జర్నలిస్టులు ఆదివారం పరామర్శించారు. శనివారం శంకర్ తండ్రి మరణించిన విషయం తెలుసుకొని మిరుదొడ్డి మండలం లింగుపల్లిలోని ఆయన నివాసంలో పరామర్శించి సానుభూతి తెలియజేసారు. జర్నలిస్టులు శంభులింగం, ముద్రకోల యాదగిరి, పంచమి గణేష్, జోడు సందీప్, అనిల్ ఉన్నారు.



## బిరప్ప స్వామి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నాగల్గిద్ద మే 05 (జనం సాక్షి)**

మనూర్ మండలం లోని తుంనూర్ గ్రామంలో నిర్వహించిన బిరప్ప స్వామి జాతర మహోత్సవానికి ముఖ్యఅతిథిగా పట్లోళ్ల సంజీవ రెడ్డి హాజరయ్యారు. దేవాలయంలో గ్రామస్థులతో కలిసి పూజ కార్యక్రమంలో పాల్గొని కొంత సమయం గ్రామస్థులతో, కుల పెద్దలతో ముచ్చటించారు, అనంతరం గ్రామ మరియు కుల పెద్దలు శాసన సభ్యుడిని సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బ్రహ్మానంద రెడ్డి, మండల నాయకులు దిగంబర్ రెడ్డి, రమేష్ చౌహాన్, విష్ణు వర్ధన్ రెడ్డి, గొల్ల బాషన్న ,గొల్ల మనోహర్, గొల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## మన్నె శ్రీనివాస్ రెడ్డిని మరోసారి గెలిపించండి

### మన్నె శ్రీనివాస్ రెడ్డి సతీమణి గీతారెడ్డి పిలుపు

**మక్తల్ మే 05 (జనం సాక్షి)**

బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డిని మరొకసారి గెలిపించాలని దీంతో కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పాలని మన్నె గీతారెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. ఆదివారం మక్తల్ మండలంలోని గుడిగండ్ల, జక్లేర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారరాన్ని చేశారు. ఈ సందర్భంగా ఆమె ఓటర్లను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలను విస్మరించిందని ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలంటే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన మన్నె శ్రీనివాస్ రెడ్డికి ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఇంటింటి ప్రచారం లో భాగంగా గుడిగండ్ల గ్రామంలో ప్రత్యేకంగా రొట్టెలు కొడుతూ మహిళలను పలకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా టిప్ పాయింట్ దగ్గర పలువురు కార్యకర్తలకు టి అందరికీ పోస్టు ఓటర్లను ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్, నియోజకవర్గం ప్రచార కార్యదర్శి బండారి ఆనంద్, సందపురం అశోక్ కుమార్ గౌడ్, గుడిగండ్ల బిఆర్ఎస్ నాయకులు నర్సిరెడ్డి, సూర్యనారాయణ, ప్రతాపరెడ్డి, మాజీ సర్పంచ్ హనుమంతు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీగా డీకే అరుణమ్మను గెలిపించండి

**మక్తల్ మే 05 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 172, 175 బుత్ లలో భాజపా ఎంపీ అభ్యర్థి డీకే అరుణకు మద్దతుగా బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ప్రజలు మోడీ పాలనను ఆకాంక్షిస్తున్నారని పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలు డీకే అరుణను గెలిపిస్తే ఈ ప్రాంతం అన్ని రంగాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కర్ని స్వామి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దేవారింటి నరసింహారెడ్డి, జిల్లా నాయకులు కావలి వెంకటేష్, సుకన్య శేఖర్, మల్లికార్జున్, అర్బన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ కర్ని



లక్ష్మి, చీరాల సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి నరేంద్ర, లింగం, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ సాగర్, బూత్ అధ్యక్షులు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



**శ్రీరంగాపూర్ మే 5 (జనం సాక్షి)**

శ్రీ రంగాపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రస్తుత మాజీ సర్పంచ్ వినిలారాణి కురుమయ్య ముఖ్య అనుచరులు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 200 మందిజిల్లేల చిన్నారెడ్డి మాట్లాడుతూ అందరూ సమన్వయంతో కలిసి పని చేస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరూ కలిసి పని చేస్తూ మన ప్రజా ప్రభుత్వా సంక్షేమ పథకాలు ప్రజలకు చెరవేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో శ్రీ రంగపుర్ ప్రస్తుత మాజీ సర్పంచ్ వినీలారాణి ,సింగల్ విండో వైస్ చైర్మన్ బి.వెంకటస్వామి, టౌన్ ప్రెసిడెంట్ టిఆర్ఎస్ అధ్యక్షులు మహేష్ గౌడ్,వార్డ్ మెంబర్లు ఆంజనేయులు, అనిత, అర్జున్, రేణుకమ్మ, విద్య కమిటీ చైర్మన్ బిసన్న, శేఖర్, ఆంజనేయులు,మూర్తి, పరుషారాముడు, నగశేశి, శ్రీను, తిరుపతయ్య, సత్యనారాయణ, శ్రీ రాములు, చిన్న బిసాన్న, సూర్య రవి, బుడ్డ ఎల్లయ్య తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ జడ్పిటిసి మరియు డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాములు యాదవ్ , శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు విష్ణు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన తాటికుంట రాంచంద్రారెడ్డి

### జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత తిరుపతయ్య అధ్వర్యంలో చేరిక

**మల్దకల్ మే 5 (జనం సాక్షి)**

మల్దకల్ మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ తాటికుంట గ్రామానికి చెందిన వై రాంచందర్ రెడ్డి నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లురవి, జెడ్పి చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శేషంపల్లి నర్సింహులు,మాజీ ఎంపిటిసి అమరవాయి కృష్ణారెడ్డి, మధుసూదన్ బాబు, రాజశేఖరరెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, తాటికుంట మాజీ సర్పంచ్ ఆంజనేయులు, గోపాల్, మున్నెప్ప, పెదొడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## ఈ నెల 8న జరిగే మాజీ మంత్రి కేటీఆర్ పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

### మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కల్వకుర్తి మే 5(జనం సాక్షి)

మాజీ మంత్రి కేటిఆర్ పర్యటనకు కల్వకుర్తి లో ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కేటీఆర్ పర్యటన హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మెజారిటీ స్థానాలను గెలుస్తామని ఆయన పేర్కొన్నారు.అబద్దాల హామీల తో ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి చరమ గీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని ఆయన పేర్కొన్నారు. పల్లెల్లో బిఆర్ఎస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందని వారన్నారు. అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయిందనీ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు. ఈ నెల 8. న కల్వకుర్తి పట్టణంలోని కేసీఆర్ ఫంక్షన్ హాల్ జరిగే కేటీఆర్ పర్యటన బహిరంగ సభ ను విజయ వంతం చేయాలని జైపాల్ యాదవ్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం, వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్,మండల పార్టీ అధ్యక్షుడు సింగం విజయ్ గౌడ్ నాయకులు మనోహర్ రెడ్డి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



## జన జాతర సభకు భారీగా తరలిన కాంగ్రెస్ నాయకులు

చిన్నంబావి మే 5 (జనం సాక్షి)

చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్దదగడ, అమ్మాయిపల్లి, వెలగొండ, లక్ష్మీపల్లి, కొప్పునూరు పెద్ద మారు వెల్టూరు చెల్లెపాడు తదితర గ్రామాల నుండి రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం ఎర్రవల్లిలో జరగబోయే జన జాతర సభను విజయవంతం చేయుటకై చిన్నంబావి మండలం నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవిని భారీ మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని, అప్పుడే దేశం అభివృద్ధి లో ముందుకు వెళుతుందని, మన ఉమ్మడి పాలమూరు జిల్లా వాసి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఉమ్మడి పాలమూరులో రెండు ఎంపీ స్థానాలు గెలిపించి సోనియమ్మకు కానుకగా ఇవ్వాలని చిన్నంబావి మండలం కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీలో ఇచ్చిన మెజారిటీ కన్నా రెండింతలు ఎక్కువ మెజారిటీ ఇవ్వబోతున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్, మాజీ జడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్, ఉమేష్ నాయుడు, జగదీష్, గంగారి శీను, కిరణ్ కుమార్ గౌడ్, వర్ధమాన్ బిచ్చన్న, రామకృష్ణ, డీఎస్ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు జన జాతర సభకు తరలి వెళ్లారు.

# భరత్ ప్రసాద్‌ను గెలిపించండి..!

### బిజెపి నాయకులు డి.నారాయణ, పురుషోత్తం రెడ్డి

వనపర్తి బ్యూరో మే 05 (జనం సాక్షి)

నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గెలుపుకై బిజెపి మండల అధ్యక్షులు సంద వెంకటేష్ ఆధ్వర్యంలో వనపర్తి మండలం ఎద్దుల గేరి, మెంటేపల్లి అంకూరు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ముఖ్య అతిథులుగా జిల్లా బిజెపి అధ్యక్షులు డి నారాయణ బిజెపి రాష్ట్ర నేత పురుషోత్తం రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రెండు లక్షల రుణమాఫీ ధాన్యానికి మద్దతు ధరపై 500/- బోనస్, పెట్టుబడి సాయం రైతు భరోసా పేరిట ఎకరాకు 15000, రైతు కూలీలకు 12,500 ఇస్తానని అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి రైతాంగానికి ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేదని, ఐదు



నెలలైనా రైతు భరోసా దిక్కేలేదని ఇప్పుడు రైతులు ఓట్లు వేయరని గ్రహించి మే తొమ్మిదో తారీఖు లోపు రైతు భరోసా పూర్తి చేస్తానని అంటే పెట్టుబడి సాయం పంటలు వేసే ముందు ఇస్తే పెట్టుబడి సాయం అవుతుంది కానీ పంట కోతలు కోసిన తరువాత పెట్టుబడి సాయం ఎలా అవుతుందని విమర్శించారు. సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ రాబోయే కాలంలో భారతదేశాన్ని విశ్వగురు స్థానంలో నిలవడానికి అహర్నిశలు శ్రమిస్తున్న నరేంద్ర మోడీకి మద్దతుగా నిలబడి పోతుగంటి భరత్ ప్రసాద్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వరరెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వనపర్తి మండల ఇన్చార్జి పెద్దిరాజు, మండల అధ్యక్షులు సంద వెంకటేష్, మాజీ మండల మాజీ సర్పంచ్ ఎద్దుల దేవేందర్, మాజీ ఉపసర్పంచ్ ఎద్దుల రవి, మెంటే హనుమంతు, మండల ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్, శక్తి కేంద్ర ఇన్చార్జులు జిపి వెంకటేశ్ యాదవ్, రాజేందర్, మాజీ వార్డు మెంబర్లు సాయన్న, రాములు ఎద్దుల అశోక్ సీనియర్ నాయకులు మెంటే నాగేంద్రం ,మెంటే ఆంజనేయులు, తిరుమలయ్య, మంద శ్రీనివాసులు, రాములు సోమన్న తిరుమలేష్ అంజి రాము శీను బీసీ రెడ్డి నరేందర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# హామీలను అమలు చేయని కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే హక్కు లేదు

### మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

మాగనూరు మే 5 (జనం సాక్షి):

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఓట్లు అడిగే హక్కు లేదని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని కొత్తపల్లి వడ్వాట్ గ్రామాలలో బిఆర్ఎస్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోలేని ఈ కాంగ్రెస్ ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. "అసెంబ్లీ ఎన్నికల్లో రైతుభరోసా పేరిట కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్కహామీని నిలబెట్టుకోలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకొచ్చి 4 నెలలు గడిచినా హామీలను అమలు చేయకపోగా, రైతులను ఇష్టారీతిగా అవమానాలకు గురిచేస్తున్నాదని అన్నారు. రైతుబంధు విడుదలలో జాప్యం, కరెంట్ కోతలు, ధాన్యానికి రూ. 500 బోనస్ హామీ ఇచ్చి నిలబెట్టుకోకపోవటమే కాకుండా కాంగ్రెస్ అనాలోచిత చర్యలతో 209 మంది ఆత్మహత్య లకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రచారంలో ఎంపీ అభ్యర్థి సతీమణి గీత రెడ్డి, నియోజకవర్గ నాయకులు రాజుల ఆశిరెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు కె. ఎల్లారెడ్డి, ఎన్నికల ఇన్చార్జి మధ్వార్ సలీమ్, పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, నాయకులు మధుసూదన్



రెడ్డి,ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహులు, సమరసింహారెడ్డి, ఎంపిటిసి సుదర్శన్ గౌడ్, హనుమంత్ రెడ్డి,అశోక్ గౌడ్, లక్ష్మణ్, జింకల్ శ్రీను, అశోక్ రెడ్డి, సూరి, రాజు, వసంత్ రెడ్డి పాల్గొన్నారు.

# సంగంబండ స్వప్నాన్ని సహకారం చేసింది కాంగ్రెస్

మక్తల్ మే 05 (జనం సాక్షి)

మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి కి మద్దతుగా మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ఆదేశానుసారం మక్తల్ మండలంలోని సంగంబండ పునరావాస కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు గవినోళ్ల గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలోని బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు గాను కాంగ్రెస్ పార్టీ హయాంలోనే సంగంబండ ప్రాజెక్టుకు రూపకల్పన చేసి, పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రాజెక్టు నిర్మాణంతో



నిరాశ్రయులుగా మారిన ముంపు బాధితులకు పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి సిసి రోడ్లు, డ్రైనేజీల తోపాటు ఆధునిక వసతులతో కొత్త గ్రామాన్ని సృష్టించడం జరిగిందన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన సంగంబండ బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన కేవలం రెండు నెలల్లోనే దాదాపు 10 కోట్ల రూపాయల నష్టపరిహారం డబ్బులను ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. గ్రామం ముమ్ముందు మరింతగా అభివృద్ధి చెందేందుకు గాను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి తోడుగా ఎంపీగా చల్లా వంశీ చందర్ రెడ్డి ని గెలిపించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేశవరెడ్డి, చిన్నారెడ్డి, నరసింహారెడ్డి, సంతోష్, మురళీధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లప్ప, దూలప్ప, అంజప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికై వంశీ చంద్ రెడ్డి గెలిపించుకుందాం

### బిమార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాకిటి శ్రీనివాస్

మాగనూరు మే 05 (జనం సాక్షి):



జిల్లా అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డిని గెలిపించుకుందామని మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాకిటి శ్రీనివాస్ కోరారు. ఆదివారం మాగనూర్ మండల కేంద్రంలోని ప్రచారంలో భాగంగా 66 బూత్ లో ఎస్సీ కాలనీలో ఇంటింటా ప్రచారంలో పలు పథకాలను ఓటర్లకు వివరించారు, 2 లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్య శ్రీ పథకం, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయిలుకే గ్యాస్ సిలిండర్లు, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు దేశం మొత్తం అమలు అవుతాయని అన్నారు. ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి ని గెలిపించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇచ్చి పాలమూరును అభివృద్ధిలో అందరం భాగస్వామ్యులం అవుదాం మని అన్నారు.ఈ ప్రచారంలో మాజీ సర్పంచ్ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చక్రపాణి రెడ్డి, ఉజ్జేలి కృష్ణయ్య, ,దండు సత్యనారాయణ, ఉదయ్ శెట్టి, వేణుగోపాల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దండు ఆనంద్ ,బాలు గౌడ్, లక్ష్మీ నారాయణ గౌడ్,మారెప్ప, బాలప్ప, రాజు, వాళి, గడ్డం వెంకటయ్య,నామలి తిమ్మప్ప, ఉజ్జేలి వెంకటయ్య, దబ్బుడు వాబయ్య,మేకలి రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు వేణు గౌడ్, గడ్డం నరేష్, టి. రమేష్, రవి, భాస్కర్, మహేష్, శివ, పరుశురాం, దత్తు, అంజి, మౌలాలి, జంగిటి అంజి, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## అరుణమ్మను గెలిపించండి

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):



పాలమూరు అభివృద్ధి కోసం ఎంపిగా డి కే.అరుణమ్మను గెలిపించాలని జిల్లా కేంద్రంలో ని 17వ వారులో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్,బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామా జి బిజెపి నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను వివరిస్తూ మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తవేసి అరుణ మ్మ ను ఎంపిగా గెలిపించి భారతీయ జనతా పార్టీకేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంబాదాస్ నగరి చేతన్, ఉమాకాంత్, కుమార్, పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే సమానత్వం.. శాంతి సౌభ్రాతృత్వం

• క్రిస్టియన్ మైనార్టీల సమస్యలు పరిష్కరిస్తా.. • పలు చర్చిల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రత్యేక ప్రార్థనలు

కాంగ్రెస్‌తోనే దేశంలో సమానత్వం శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తుందని మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ స్పష్టం చేశారు. క్రిస్టియన్ల కోసం ప్రత్యేక స్మశాన వాటికల నిర్మాణానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానన్నారు. క్రిస్టియన్లను కాంగ్రెస్ కాపాడుకుంటుందని, వారి సమస్యల పరిష్కారానికి తనవంతుగానూ పాటుపడతానని హామీనిచ్చారు. ఆదివారం సంగారెడ్డిలోని పలు చర్చిల్లో నీలం మధు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బ్రీమ్, హస్నో ప్రార్థన మందిరం, సౌందర్య సీయోను చర్చి, మెథడిస్ట్ చర్చి, సిఎస్ఐ, షారోన్ చర్చిల్లో ఆయనతో ఫాదర్‌లు ప్రార్థనలు చేయించారు. ఈ సందర్భంగా నీలంను శాలువాలతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ చైర్మన్, డిసిసి అధ్యక్షులు నిర్మలా జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యానారాయణ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

సంగారెడ్డి ప్రతినిధి/పటాన్‌చెరు, మే 5 (జనంసాక్షి)













## గేటెడ్ కమ్యూనిటీ కాలనీల్లో అన్నివసతులు
## బాధ్యత తీసుకుంటానని నీలం హామీ

గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్ మెంట్స్, విల్లాస్ లో నెలకొన్న సమస్యలు శాశ్వతంగా పరిష్కరించేందుకు తనవంతుగా బాధ్యత తీసుకుంటానని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం రాత్రి సమావేశం పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని విజన్ ఉర్జిత్ విల్లా కమ్యూనిటీ, త్రిపుర గేలక్సీ అపార్ట్‌మెంట్స్, నైబర్ ఉడ్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులతో ఎంపీ అభ్యర్థి నీలం మధు సమావేశం అయ్యారు. పటాన్‌చెరు ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, ఎలక్షన్ కోఆర్డినేటర్ అశోక్ గౌడ్ హాజరయ్యారు. వారంతా ఆయా కమ్యూనిటీలో ఉన్నటువంటి ప్రధాన సమస్యలను ఎంపీ అభ్యర్థి నీలం మధు దృష్టికి తెచ్చారు. దీనికి స్పందించిన ఎంపి అభ్యర్థి నీలం మధు మాట్లాడారు. ముఖ్యంగా తాగునీరు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, ఇంకుడు గుంతలు, సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. తెల్లాపూర్‌కు ఎంఎంటిఎస్ రైలు సేవలు పొడగింపు, అలాగే కాలనీల నుంచి రైల్వే స్టేషన్‌కు కనెక్టివిటీకి సరైన రోడ్లు వేసేందుకు దోహదపడతానని చెప్పారు. ప్రత్యేకంగా పాస్ పార్ట్ సేవా కేంద్రం ఏర్పాటుకు చొరవ తీసుకుంటానని పేర్కొన్నారు. తెల్లాపూర్ పరిధిలో ఉన్న చెరువుల అభివృద్ధికి సైతం కృషి చేస్తానని చెప్పారు. తనను ఎంపీగా గెలిపిస్తే కేంద్రం నిధులతో పాటు రాష్ట్ర ఇక్కడికి ప్రభుత్వ నిధులను తీసుకువచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను ఆశీర్వదించి, ఈ పార్లమెంట్ ఎన్నికలలో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



# బీజేపీతోనే ఓబీసీలకు సంక్షేమం

**హైదరాబాద్, మే 5 (జనంసాక్షి) :** బిజెపి ఓబిసి సామాజిక సమ్మేళనం హైదరాబాద్ పార్లమెంట్ గోల్కొండ జిల్లా కార్వాన్‌లో బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షులు ఉదయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. బిజెపి హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాధవి లత, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, మాజీ ఎంపీసీ కమిషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ హాజరయ్యారు. నరేంద్ర మోడీ ఓబిసిలను చేసిన సంక్షేమాలను గురించి వివరించారు. జాతీయ బీసీ కమిషన్‌ను చట్టబద్ధత కల్పించింది మోడీ, 27 మంది ఓబీసీ కేంద్ర మంత్రుల నియమించింది మోడీ ప్రభుత్వం. జనాభాలో 50శాతం కానీ ఎక్కువ అన్న ఓబిసివర్గానికి చెందిన వారు మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలు పొందారు. 18 వృత్తులకు సంబంధించి పీఎం విశ్వకర్మ యోజన ద్వారా ఓబిసిలకు ఎంతో మేలు జరుగుతుంది. బీసీ ఎస్సీ ఎస్టీ వర్గానికే కాకుండా సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల వారికి కూడా 10శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత మోడీదే అని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఉమారాణి, బిజెపి ఓబిసి జిల్లా కోఆర్డినేటర్



పూసరాజు, మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజయ్ ఘనాతే మోర్చా రాష్ట్ర, కార్యదర్శి మోకాళ్ళ, మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ ప్యారాసాని వెంకటేష్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ద్విజెర్ సింగ్, బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ఇన్చార్జ్ రవీందర్ సింగ్ కార్పొరేటర్ లాల్ సింగ్ కార్వాన్ అసెంబ్లీ కన్వీనర్ గోవర్ధన్ శ్రీనివాస రామాపురం ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా నర్సింగరావు బిజెపి, ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు ముకేశ్ సాగర్, ప్రవీణ్ కుమార్ సుధాకర్ యాదవ్ వివిధ కుల సంఘాల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.



# బీజేపీకి ఓటేస్తే కన్నబిడ్డలా చూసుకుంటాం : సంగీతా రెడ్డి

**హైదరాబాద్, 5 మే (జనంసాక్షి) :** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలందరికీ సురక్షితమైనటువంటి జీవితాన్ని అందించేందుకు కట్టుబడి ఉందని చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి ప్రముఖ వ్యాపారవేత్త అయిన డాక్టర్ సంగీతారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆమె కొండాపూర్ లోని హొటల్ మినర్వా గ్రాండ్ లో జరిగిన ఆత్మీయ భేటీలో ఆమె పలువురు ఐటి నిపుణులు, యువతీ యువకులను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక బిడ్డ పుట్టినప్పుడు ఎలాగైతే తాము జాగ్రత్తలు తీసుకుంటామో అదే విధంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి నియోజకవర్గ ప్రజల గురించి కూడా అంతే జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని సూచన చేశారు. ప్రధాని మోదీ భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచదేశాలకు చాటి



చెప్పారని ఆమె తెలిపారు. భారతదేశాన్ని ప్రపంచదేశాలకు ఆదర్శంగా నిలుపుతున్న నరేంద్రమోదీని మరోసారి ప్రధాని చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కొండా సంగీతారెడ్డి చెప్పారు. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోడీ రోజుకు నాలుగు నుంచి ఐదు గంటలు మాత్రమే నిద్రపోతారని. ఆయన రోజుకు దాదాపు 18 గంటలు కష్టపడతారని ఆయనలో ఒక దైవ శక్తి దాగి ఉందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ప్రపంచంలోని అగ్రరాజ్యాల అధినేతలు కూడా ఇవాళ నరేంద్ర మోదీని విశ్వగురుగా కీర్తిస్తున్నారని ఆమె అన్నారు. దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపిచడానికి నరేంద్రమోదీని, చేవెళ్లను ప్రగతి మార్గంలో పయనించజేయడానికి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని కొండా సంగీతారెడ్డి కోరారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డికి చేవెళ్ల ప్రాంతంపై ఎనలేని అభిమానమని, అందుకే ఆయన నిత్యం ప్రజా సేవలోనే ఉంటారని ఆమె చెప్పారు. మే 13న జరగనున్న పోలింగ్ లో పెద్ద సంఖ్యలో పాల్గొని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట బీజేపీ మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలు ఉన్నారు.